18 సూర్య
వ వసంతంలోకి ...
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 19 సెప్టెంబర్ 2024
పేజీలు : 9



## అంబేద్కర్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో గణనాధుడి నిమజ్జనోత్సవం

తలకొండపల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఉత్సవకమిటి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాధుడి నిమర్జనోత్సవ కార్యక్రమాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవకమిటి నాయకులతో కలిసి మంద రాములు, జంగమ్మ దంపతులు, సురేష్, సౌజన్య దంపతులు కుటుంబీకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన లడ్డూవేలం లో గణనాధుడి లడ్డూ ప్రసాదాన్ని మంద సురేష్, సౌజన్య దంపతులు 24వేల రూపాయలకు దక్కించుకున్నారు. మిగతా 2లో

# ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

### తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన లబ్ధిదారులకు మంజూరు అయిన 30 కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం వల్ల ప్రభుత్వ ఆర్థిక శాఖ శోభనంలో ఉందని ఒక్కొక్క హామీని దశల వారీగా నెరవేరుస్తామని ఆయన అన్నారు. రైతు రుణమాఫీని ఇప్పటివరకు చేశామని కొందరికి ఇంకా జరగలేదని వారందరి కూడా న్యాయం జరిగేలా చూస్తామన్నారు.కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం కూడా అందజేస్తామన్నారు. కేరెల్లి గ్రామానికి చెందిన సోమిరెడ్డి దాత సహకారంతో నిర్మించిన మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామ బస్ సెల్టార్ ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్,పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నరసింహులు, మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి పట్లోళ్ల రాములు, హన్మంత్ రెడ్డి, రామ్ రెడ్డి,బాబా ఖాన్, అశోక్ ముదిరాజ్, స్థానిక



ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పోషక పదార్థాలు తిన్న గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటారు

★బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 18):పోషకాహార విలువలు కలిగిన పదార్థాలు తినడం వల్లనే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని గర్భంతో ఉన్నవారు పోషకాహారాలు ఉన్న పదార్థాలు మాత్రమే తీసుకోవడం వల్ల పుట్టే పిల్లలకు పోషకాహారాలు లోపం లేకుండా ఉంటుందని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని బాలాపూర్ లో అంగన్వాడీ హయత్ నగర్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ పాల్గొని ఆమె మాట్లాడారు... పోషణ పదార్థాలు ఉన్న ఆహారపదార్థలు తినడం మాత్రమే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కడుపుతోని ఉన్న వారు పోషకాహారాలు పదార్థాలు మాత్రమే తీసుకోవడం వల్ల పుట్టే పిల్లలకు పోషకాహారం లోపం లేకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, సిడిపిఓ రేణుక, ఎన్ ఆర్ హెచ్ఎం జిల్లా కోఆర్డినేటర్ ఆశ్రిత, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్, సూపర్వైజర్ అనిత, అంగన్వాడీ టీచర్లు సిబ్బంది, పాల్గొన్నారు.

# రెండు నెలల్లో అర్హులందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

▸▸ ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ▸▸ జిల్లా కలక్టర్ శశాంక




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ :
రెండు నెలల్లో అర్హులైన వారందరికి డబల్ బెడ్ రూమ్‌లను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మెన్ , షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నియోజక వర్గంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలను జిల్లా కలక్టర్ శశాంకతో ఎమ్మెల్యే పరిశీలించారు. అయితే మౌళిక సదుపాయాల కల్పన లే కుండా అసంపూర్తిగా కొన్ని నిర్మాణాలు ఉన్నట్లు వారి దృష్టికి రావడంతో త్వరిత గతిన వాటిని పూర్తి చేసి అందుబాటులోనికి తేవాలని అధికారులకు సూచించారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన పేదలకు ఇండ్ల కేటాయింపు జరగాలని ఎమ్మెల్యే జిల్లా కలక్టర్ దృష్టికి తీసుకు వెల్లారు. డబల్ బెడ్ రూమ్‌ల పరిశీలన అనంత రం జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్‌లు అర్హులైన వారికి అందాలని గతంలో చాలా సార్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమమను కలిసారన్నారు. వెంటనే అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తి చేసి మౌళిక సదుపాయాల కల్పన వంటి వాటిపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాస గృహాల కేటాయింపు కోసం కకృతనిశ్చయంతో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

# భారీ వర్షాలతో పొలాలలో నిలిచిన నీరు...

★కుళ్ళిపోతున్న మొక్కల మొదలు, మాడిపోతున్న ఆకులు
★నిలవని పూత గుడాలు, రాలిపోతున్న కాయలు
★మూసి నది పరివాహక ప్రాంతాల్లో పత్తికి ఎక్కువ నష్టం



నీరు ఎక్కువ కావడంతో కుళ్లి పోయిన పత్తి.

నవాబుపేట,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18):ఇటీవల కురిసిన భారీ వర్షాలుకు మూసి నది పరివాహక ప్రాంతంలో పత్తి రైతులు ఎక్కువగా నష్టపో యారు. తెల్ల బంగారం పండిస్తున్న రైతులకు కంటి నిండా నిద్ర లేకుండా చేశాయి. పోటెత్తిన వరదల తో పొలాలలో నీరు నిల్వ ఉండటం.. వాతావరణం లో మార్పులు తేమ శాతం పెరగడం ప్రతి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. గుమ్మడి, ఆకుమచ్చ కాయ కుళ్ళు ఎర్ర తెగుళ్లు బారిన పడిగా..మొక్కల మొదళ్లు కుళ్లిపోయాయి, కుళ్ళిపోతున్నాయి. ఆకులు మాడిపోయి పసుపు ఎరుపు రంగులోకి మారుతున్నాయి. నిలువని పూత గుడలు కాయలు రాలి పోతున్నాయి. పత్తి పొలాలను చూసి రైతులకు కన్నీళ్లు కారుస్తున్నారు. మిగతా 5లో

# గణపయ్యకు ప్రత్యేక పూజలు

## ఓ బి సి జిల్లా అధికార ప్రతినిధి నక్క శ్రీనివాస్ యాదవ్



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): మండల పరిధిలో మొండి గౌరెల్లి లో అమ్మాయి యూత్ ఆధ్వర్యంలో గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓ బి సి జిల్లా అధికార ప్రతినిధి నక్క శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. గణపయ్యకు నవరాత్రులు భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించి, ప్రజలు, రైతులు పాడిపంటలతో సుఖ శాంతులతో ఉండాలని గణపయ్యను కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడాల వెంకటేష్, మాదం జంగయ్య, బొడ్డు అనిల్ కుమార్, బొడ్డు అవినాష్, శివ, కర్ణాటక కళ్యాణ్, సంఘం శ్రీకాంత్, పులి కుమార్, మేకల శివ తదితరులు పాల్గొన్నారు.

## చింతపట్లలో పశువుల వైద్యాధికారి పోస్టును వెంటనే భర్తీ చేయాలి



### సిపిఎం నాయకులు సిహెచ్ సత్యం

యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): మండల పరిధిలో చితపట్ల గ్రామంలో పశువుల వైద్యాధికారిని పోస్టును వెంటనే భర్తీ చేయాలని సిపిఎం నాయకులు సిహెచ్ సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని గత మూడు నెలల క్రితం వైద్య అధికారి రిటైర్మెంట్ కావడంతో పోస్ట్ ఖాళీగా ఉన్నది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కాలిగున్న పోస్టును భక్తి చేయకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. రైతులు పశువుల పెంపకంతో అత్యధికంగా పాల ఉత్పత్తి కేంద్రంగా చింతపట్ల గ్రామము గుర్తించబడింది. పశువులకు, మేకల గొర్రెలకు, రోగాలు రావడంతో పర్మినెంట్ పశువుల వైద్యాధికారు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే పశువుల వైద్యాధికారులు నియమించాలని, లేనియెడల గొర్ల కాపరులు, రైతులు మండల కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేస్తామని చెప్పారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



### – ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): రాజీ మార్గమే రాజమార్గమని, చిరు తగాదాలతో పోలీసు కేసులు నమోదై న్యాయస్థానాన్ని ఆశ్రయించినవారు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలని ఆమనగల్లు ఎస్.ఐ వెంకటేష్ కోరారు. ఆమనగల్లు కోర్టులో ఈనెల 18నుండి 28వరకు జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఎస్.ఐ వెంకటేష్ లోక్ అదాలత్ వివరాలు వెల్లడిస్తూ చిన్న చిన్న తగాదాలు, యాక్సిడెంట్లు, భూతగాదాలు, కొట్లాటలు, కొట్టుకున్న కేసులు, ఛీటింగ్ , చిట్ ఫండ్, చిన్న చిన్న దొంగతనం వంటి కేసుల్లో ఇరువురు కూర్చోని పెద్దల సమక్షంలో మాట్లాడుకొని ఈనెల 18 నుండి 28 వరకు న్యాయమూర్తి సమక్షంలో రాజీపడవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కేసులు నమోదై కోర్టును ఆశ్రయించిన వారందరు సద్వినీయోగం చేసుకోవాలని ఎస్.ఐ వెంకటేష్ తెలిపారు.

## సిఇఐఆర్ ద్వారా బాధితులకు పొడగొట్టుకున్న ఫోన్‌లు అప్పగింత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాలతో పాటు కందుకూరు మండలం, హైద్రాబాద్‌లకు చెందిన నలుగురు బాధితులు పొడకొట్టుకున్న సెల్‌ఫోన్లను సిఇఐఆర్ ద్వారా గుర్తించిన పోలీసులు బుధవారం అందజేశారు. కడ్తాల్‌కు చెందిన గిరి, సాయిరెడ్డిగూడకు చెందిన వాసు, హైద్రాబాద్‌కు చెందిన సందీప్, రావిచేడ్‌కు చెందిన సంతోష్‌ల ఫోన్‌లు ఇటీవలికాలంలో పొడగొట్టుకున్నట్లు కడ్తాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సిఇఐఆర్ ద్వారా దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఫోన్లను గుర్తించి బుధవారం సి.ఐ శివప్రసాద్ , ఎస్.ఐ వరప్రసాద్‌లు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తమ ఫోన్లను అప్పగించిన కడ్తాల్ పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్ళు రామకోటి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువనాయకులు గణేష్ జన్మదిన వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువనాయకులు పోతుగంటి గణేష్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద తన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ, ప్రైమరి స్కూల్‌లో చిన్నారులకు స్లేట్స్, నోటు బుక్కులు అందజేసి, ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు అరటిపండ్ల పంపిణీ. చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు గణేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు పుట్టిన రోజు వేడుకల పాటను పాడి చిన్నారులు అనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే సేవ భావాన్ని అలవర్చుకోవాలని, తాను సంపాదించిన సంపాదనలో కొంత భాగం పేద ప్రజల సేవలకు అందిస్తే ఎంతో ఆనందాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య, టిఆర్ఎస్ నాయకులు పోతుగంటి మల్లేష్, పోతుగంటి కుమార్ , యువకులు ఆశ్వ ప్రహ్లాద్, గిరిజన నాయకుడు కోర్ర క్రిష్ణ నాయక్, తెలుగుప్రభ రిపోర్టర్ మహేష్, తూర్పు శ్రీను, రవూఫ్, తిరుపతి, ఎర్ర శ్రీశైలం తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో గణనాధుడి నిమజ్జనోత్సవం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా లడ్డుప్రసాద గ్రహితను ఉత్సవకమిటి ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై బొజ్జగణపయ్యను ఉంచి బ్యాండు వాయిద్యాలు, యువకుల నృత్యాలు, మహిళల బతుకమ్మల మధ్య గణనాధుడిని నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉత్సవకమిటి సభ్యులు ఏ. జగదీశ్వర్, శ్రీశైలం, శ్రీను, హరికృష్ణ, గణేష్, రాజేష్, మల్లేష్, నవీన్, వంశీ, యాదయ్య, రమేష్, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## లడ్డు కైవసం చేసుకున్న భూపతి స్వాతి రామకృష్ణ

**- గంగమ్మ వోడికి బొజ్జ గణపయ్య - మహిళల నృత్యాలు కోలాటం, ఆటలతో**



యాచారం మేజర్ న్యూస్,(సెప్టెంబర్18): యాచారం మండలం నందివనపర్తి గ్రామం అమ్మోరు తోట కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహించిన గణనాధుడి లడ్డూ వేలం పాటలో భూపతి స్వాతి రామకృష్ణ 46 వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూ వేలం పాటలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, లడ్డు కైవసం చేసుకున్న వారి కుటుంబానికి కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ లడ్డూను కైవసం చేసుకున్నందుకు కుటుంబసభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని ఊరేగింపు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.మహిళల ఏకరూప దుస్తులతో వేసిన కోలాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో గుండె రాఘవేందర్, పెరుమల్ల విక్రమ్,శెట్టిమల్ల శ్రీకాంత్, శ్రీనాథ్,మరాటి వివేక్, పంబాల శివాజీ,తెలగమల్ల పృధ్వి,ప్రశాంత్, కార్తీక్ అఖిల్, గుండె మధు, పెరుమాళ్ళ వంశీ , కరుణాకర్,కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

## మానవత్వం చాటుకున్న యువ నాయకుడు



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): నిరుపేదలు ఆపదలో ఉంటే నేనున్నాను అనేవారు ఈ రోజుల్లో చాలా తక్కువ నేనున్నానంటూ పేద ప్రజలకు ఏదో చేయాలి అనే సంకల్పంతో నేనున్నానంటూ యువ నాయకుడు సేవా కార్యక్రమాలు, భక్తి కార్యక్రమాలు యువతకు క్రీడలు విద్యపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగుతున్నాడు.కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల యాదమ్మ మంగళవారం మధ్యాహ్నం మరణించారు. బుధవారం వారి అంతక్రియల నిమిత్తం కానం ప్రేమ్ కుమార్ గౌడ్ 5000 రూపాయలు వారి కుమారులకు ఇచ్చారు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.



( బాలాపూర్ మేజర్ న్యూస్ ): బాలాపూర్ భజన మండలికి ఘనంగా సన్మానించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి తోపాటు సభ్యులందరికీ భజన మండలికి శాలువాతో సత్కరించి లడ్డు ప్రసాద్లను అందజేశారు. భజన మండలి కొలను జంగారెడ్డి, గుండోజీ వెంకటాచారి, కొంతం నరసింహారెడ్డి, శివారెడ్డి, పల్వాయి శ్రీకాంత్,నీరుడు నాగేష్, ముత్యాల వినోద్, బాల్ రెడ్డి, కప్పటి జగన్, డోలాక్ ప్లేయర్ కప్పటి జగన్ పాల్గొన్నారు.

## అనుమానా స్పదస్థితిలో మహిళ మృతదేహం లభ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : గండిపేట్ చెరువులో అనుమానస్పద స్థితిలో మహిళ మృతదేహం లభ్యమైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమలి ఫాంహౌస్‌కు సమీపంలో గండిపేట్ చెరువులో ఓ మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో సంఘటనస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గుర్తించారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, మెరూన్ కలర్ టాఫ్, క్రీం కలర్ లెగ్గిన్ ధరించినట్లు తెలిపారు. మెడలో తాయత్తు సైతం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు మహిళ మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# టాస్క్ సిఓఓగా బాధ్యతలు చేపట్టిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు టాస్క్ సిఇఓ శ్రీకాంత్ సిన్హా చేతులమీదుగా , నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తనపై నమ్మకంతో టాస్క్ సిఓఓగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్‌బాబు, సి.ఇ.ఓ. శ్రీకాంత్ సిన్హాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ ప్రాంతానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తూనే నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.

# పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి

● అభివృద్ధి పథకాలు ప్రజలందరికీ చెందాలి ● పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ● లబ్దిదారులకు కల్యాణాలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేసిన టీఆర్ఆర్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(సెప్టెంబర్18):పేదింటి ఆడ పిల్లలకు ప్రభుత్వం అండగా ఉంటుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాల అందించేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమం కోసం కృతనిత్యంతో పని చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోతాసిల్దార్ మురళీధర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి,చైర్మన్ మొగులయ్య,కాంగ్రెస్ పార్టీ బ్లాక్-2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయగౌడ్, జలీల్,రాంచందర్, వెంకట్,శివరాం నాయక్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది, కళ్యాణలక్ష్మి షాదీముబారక్ లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులోని ప్రభుత్వ అస్పత్రిని సందర్శించిన సబ్ కలెక్టర్

● రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

● అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవు

● సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)ః రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఎవరు కూడా ఎలాంటి అశ్రద్ధ చేసిన చర్యలు తప్పావు అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని జిల్లా స్థాయి ప్రభుత్వ అస్పత్రిని ఆయన బుధవారం నాడు సందర్శించి తీరు తెన్నులను తెలుసుకున్నారు. అస్పత్రి సూపరిండెంట్ రవి శంకర్ తో పాటు ఇతర డాక్టర్స్ తో కలిసి వివిధ రోగుల వార్డులను మందుల గదులు, మరుగు దొడ్లు తదితర వాటిని పరిశీలించారు. అలాగే అస్పత్రి లో చికిత్స పొందుతూన్న రోగుల తో మాట్లాడి వైద్య సేవలపై అరా తీశారు. అలాగే జిల్లా అస్పత్రి పిపి యూనిట్ విభాగంలో కొనసాగుతున్న తాండూరు నర్సింగ్ కాలేజిని కుడా సబ్ కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. అస్పత్రి ని ఇంకా మరింత మెరుగు పర్చవాల్సిన అవసరం ఉందని సబ్ కలెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ వెంట తాం దూరు తహసీ ల్దార్ తారసింగ్, అస్పత్రి ఆర్ ఎమ్ ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారి మాణిక్ రావు, తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ అస్పత్రిని సందర్శించిన సబ్ కలెక్టర్

# గణనాథుని లడ్డు దక్కించుకున్న తమ్మన్నగారి సురేందర్ రెడ్డి



వికారాబాద్ డెస్క్ ,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18):దోమ మండలపరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామంలో వినాయకా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వెలసిన గణనాథుని దగ్గర బుధవారం నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన తమన్నా గారి సురేందర్ రెడ్డి 1 లక్ష 16వేల రూపాయలకు పెద్దలడ్డును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వేలం పాటలో లడ్డు దక్కించుకున్న తమన్న గారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... 12 రోజుల పాటు పూజలు అందుకున్న లడ్డును తీసుకున్నందుకు సంతోషంగా ఉందని,గ్రామంలో అందరు కూడా సోదర భావంతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రూ. 4లక్షల 50వేలకు లడ్డు దక్కించుకున్న ఐలవ్ రామన్నగూడ టీమ్



చేవెళ్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 11 రోజులపాటు భక్తులచే పూజలు అందుకున్న గణపయ్యకు రామన్నగూడ భక్తులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనం నిర్వహించారు. అంతకుముందు నిర్వహించిన గణేష్ లడ్డు వేలం పాటలో ఐలవ్ రామన్నగూడ రూ.4 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. సందర్భంగా యువ నాయకులు పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ప్రసాదం పొందడం చాలా సంతోషంగా ఉందని, గణపయ్య ఆశీస్సులు తమ గ్రామం పై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# 23న సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు ఇంటర్వ్యూలు

● మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18) : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ రెసిడెంట్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఇంటర్వ్యూలకు నేరుగా సంబంధిత ఒరిజినల్ ధ్రువ పత్రాలతో పాటు జిరాక్స్ నఖల్ కాపీలతో హాజరు కావాలన్నారు. వివిధ విభాగాల్లో (57) సీనియర్ రెసిడెంట్స్ పోస్టులకు సంబంధించిన వెబ్ సైట్ ద్వారా తెలుసుకోవాలన్నారు.

# 27న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

● జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హన్మంత్ రావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18)ఃజాతీయ యువజన ఉత్సవాలు- 2025లో భాగంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటల నుంచి అనంతగిరిలోని హరిత రిసార్ట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి హన్మంత్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సాహవంతులైన యువతీ యువకులు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు వయస్సు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

1.జానపద బృందం నృత్యం, గీతం
2.జానపద సోలో వ్యక్తిగత (నృత్యం గీతం)
3. కథ రచన , 4. పెయింటింగ్
5. డిక్లమేషన్/ఎల్యుకేషన్
6. కవిత్వం
7. హస్తకళ, వస్త్రకళ మరియు వ్యవసాయ ఉత్పత్తులు.

తదితర అంశాల్లో పాల్గొనదలచిన వారు తమ పేర్లను యువజన, క్రీడల శాఖ అధికారి కార్యాలయంలో, వాట్సాప్ (9676638201) ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# తీవ్ర ఉత్కాంటంగా మారిన భూ పంచాయతీ

● డిఎస్ పి కార్యాలయంకు చేరిన పంచాయతీ



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)ః తాండూరులో బుధవారం నాడు జరిగిన ఒక భూ పంచాయతీ తీవ్ర గొడవకు దారి తీసింది. తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల పాత లారీ పార్కింగ్ ఎదురు గల ఈ భూమిలో ఈ గొడవ జరిగింది ఈ భూమి వివాదం కొన్నేళ్ల నుంచి కొనసాగు తుంది. సర్వే నెంబర్ 51లో మిగిలి పోహిన పదమూడు గుంటల భూమిలో తీవ్ర గొడవవు జరుగుతున్నాయి ఈ భూమిలో కట్కా మ్ వీరేందర్, రాజక్, ఇర్ఫన్, మధ్య గొడవలు జరుగుతున్నాయి ఈ భూమికి సంబందించిన డ్యాక్కు మెంట్స్ అన్నీ తన దగ్గర ఉన్నాయి అని వీరేందర్ భూమి ని స్వాధీనం చేసుకోవడానికి వచ్చారు. ఇంతలోనే రాజక్, ఇ ర్ఫన్ లు వచ్చి భూమి తమదే అంటూ అనడంతో తీవ్ర గొడవ జరగడం పోలీస్ లు రంగ ప్రవేశం చేశారు. దింతో ఇరు వర్గాల వారు డి ఎస్ పి కార్యాలయం కు చేరుకొని పిర్యాదు చేశారు. అన్నీ విషయలు పరిశీలించి న్యాయం చేస్తా అని డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

# గ్యాస్ సబ్సిడి లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ



గ్యాస్ సబ్సిడి గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 17): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం గ్యాస్ సబ్సిడి పొందిన లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు వెంకటయ్యగౌడ్, గోపాల్‌రెడ్డి, అంబయ్యగౌడ్, సాయిలు, సంజీవ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

● మోమిన్‌పేట మండల ప్రత్యేకాధికారి డాక్టర్ పూర్ణ చంద్ర రావు



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డాక్టర్ పూర్ణ చంద్ర రావు.

మొమిన్‌పేట,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18) : ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని మోమిన్ పేట మండల ప్రత్యేక అధికారి డాక్టర్ పూర్ణ చంద్ర రావు అన్నారు. బుధవారం మోమిన్ పేట మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు పిల్లలలో ఉన్న అత్మ న్యూనత భావాన్ని తొలగిస్తే మంచిగా రాణిస్తారని చెప్పారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బయటికి తీసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపిడిఒ విజయలక్ష్మి, మండల విద్యాధికారి గోపాల్, జిహెచ్ఎంలు గౌరీ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, బి. మల్లేశం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ స్వచ్ఛభారత్ అభియాన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 18) ః అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ ఎస్ఎఫ్‌డి ఆధ్వర్యంలో చేవెళ్ల డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్, స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ....నేటి సమాజంలో ప్లాస్టిక్ వినియోగం చాలా స్థాయిలో పెరిగిపోయిందని, ఆ ప్లాస్టిక్ వల్ల ఈభూ ప్రపంచానికి విపరీతమైనటువంటి నష్టం చేకూరే పరిస్థితిలో ఉందన్నారు. మనం వినియోగించినటువంటి ప్లాస్టిక్ ఇతర కారణాల ద్వారా నదుల్లోకి నదుల నుండి సముద్రాల్లోనికి చేరుతుందని, దాని ద్వారా నీటి కాలుష్యం, నీటిలో జీవించేటటువంటి జీవులకు ఇబ్బందికరంగా కూడా మారుతుందన్నారు. ఈప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం ఎస్ఎఫ్‌డీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్ అభియాన్ తీసుకుని యూనివర్సిటీలో, కళాశాలలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కళాశాలలో వినియోగించేటటువంటి వాటర్ బాటిల్స్ ఇతర కవర్లు వాటిని అక్కడ ఇక్కడ పారవేయకుండా డస్ట్ బిన్‌లోనే వేయాలని, దీని ద్వారా వాటిని కాల్చివేయడం లేదా రీసైక్లింగ్ చేయడం జరుగుతందన్నారు. ఈకార్యక్రమంలో అనిల్, శివ, నితీష్, ప్రణయ్, హరీష్, అఖిల, ప్రవళిక, సంధ్యా, శిరీష, సలోని, అమూల్య, భానుశ్రీ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## గణేష్ కమిటీ గణనాథుని లడ్డును దక్కించుకున్న తేజ



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డు ఇందిరమ్మ కాలనీలో లడ్డూ వేలంపాటలో తన్నీరు మాధవ్‌లక్ష్మి కుమారుడు తేజ రూ.1.11 లక్షలకు లడ్డును దక్కించుకున్నాడు. దీంతో పాటు కలషాన్ని కృష్ణవేణి కుమారులు విశాల్, వాసులు రూ.69 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వెంకటస్వామి, అశోక్‌గౌడ్, శ్రీధర్, వెంకటేష్, ప్రకాష్‌గౌడ్, హీరాలాల్ నాయక్, గోవింద్ నాయక్, యాదగిరి, రవి నాయక్, లింగరాజు, లక్ష్మణ్, రవి, గోపాల్ నాయక్, చారి, గ ణేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మణికొండలో గణేష్ లడ్డు 6లక్షలు...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 18)ః వినాయక నవరాత్రులలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్ లోని నెక్నాంపూర్ గణేష్ ఉత్సవ కమిటి వారు ఏర్పాటు చేసిన వినాయక లడ్డు వేలం పాటలో నెక్నాంపూర్‌కు చెందిన బిల్డర్ కుంభగళ్ల రవికాంత్ ఆరు లక్షల రుపాయలకు కౌవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులు పూజలు అందుకొని గణేషుడి చెంద ఉన్న లడ్డును వెలంలో గెలుచుకొవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చాలా అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూర్ మున్సిపాలిటిని సందర్శించిన కలెక్టర్

### ★ఎమ్మెల్యే వీర్లపల్లి, అధికారులతో కలిసి డబుల్‌బెడ్రూమ్ ఇండ్ల పరిశీలన





కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):కొత్తూర్ మున్సిపాలిటిని బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వ్రీర్లపల్లి శంకర్, వివిధ శాఖల అధికారులు, నాయకులతో కలిసి డబుల్‌బెడ్రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలెక్టర్‌కు వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్‌ను ఎమ్మెల్యే , కాంగ్రెస్ నాయకులు సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ బతుక లావణ్య దేవేందర్‌యాదవ్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్, కౌన్సిలర్లు, కోస్గి శ్రీనివాస్, నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహ్మ, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల పనివేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

### ★టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): గురుకుల పాఠశాలల పని వేళలు శా యంగా ఉండాలని టీఎస్ యుటిఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. టీఎస్ యుటిఎఫ్ గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం నిరసనలో భాగంగా కందుకూరు మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థులపై మానసిక వత్తిడి, పౌష్టికాహారలోపం, శారీరక వ్యాయామం లోపం వివిధ మానసిక రుగ్మతలకు దారితీసి ఆత్మహత్యలకు కారణమౌతున్నాయని, ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్ని గురుకుల సొసైటీల్లో ఒకే పనివేళలను నిర్ణయిస్తూ జి.ఒ నెం. 16ను 2 ఆగస్టు 2024 న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి పేరుతో ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఈ టైంటేబుల్ శాస్త్రీయంగా లేదని, విద్యార్థులపై వత్తిడి పెంచేదిగా ఉన్నదని, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుందని సర్వత్రా ఆందోళన వ్యక్తమౌతున్నదని అన్నారు. పాఠశాలల ప్రాంగణంలో వసతి గృహాలు లేనందున నూతన పనివేళలు సిబ్బందికి కూడా కష్టంగా మారినవన్నారు. ఉదయం 8.00 నుండి 11.15 వరకు ఏకబిగిన తరగతిలో కూర్చోవటం కేవలం పది నిముషాల వ్యవధిలో 6 వందల మంది విద్యార్థులు కాల కృత్యాలు తీర్చుకోవటం, ఉదయం స్నానాదులకు కేవలం 15 నిమిషాలు మాత్రమే సమయం నిర్ణయించటం సమంజసం కాదని అన్నారు. విద్యార్థులకు ఉదయం 7.00 లకు అల్పాహారం అందించి మధ్యాహ్నం 1.00 కు భోజనం పెట్టడంతో ఆకలికి ఆగలేకపోతున్నారని, సాయంత్రం 4.30 కు స్నాక్స్ ఇచ్చి, 6.30 కే భోజనం పెట్టడంతో సరిగా తినటం లేదని పడుకునేముందు ఆకలి అంటున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. పనివేళలు విద్యార్థులకు అనుగుణంగా సవరించాలని డిమాండ్ చేశారు. 2016-17 విద్యాసంవత్సరంలో అత్యధికంగా 750 గురుకులాలను ఒకేసారి ప్రారంభించారని, అవన్నీ అద్దె భవనాల్లో అరకొర వసతులతో నిర్వహిస్తున్న భవనాల్లో అత్యధికం గురుకులాల నిర్వహణకు అనుకూలంగా లేవని, కొన్ని పాఠశాల్లో తరగతిగదులే వసతిగృహాలుగా ఉన్నాయన్నారు. స్టాఫ్ క్వార్టర్స్ లేవని పాఠశాలలు ఊరికి దూరంగా, పట్టణాలకు శివారు ప్రాంతాల్లో ఉన్నాయన్నారు. స్థానికంగా వసతి లేనందున ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమీపంలోని పట్టణం, గ్రామంలో నివసిస్తూ రాకపోకలు సాగించాల్సి వస్తున్నదని, ఉదయం 8.00 ల నుండి మ. 2.30 వరకు ఉపాధ్యాయులు అందరూ డ్యూటీలో ఉంటారని అన్నారు.మ. 2.30 నుండి 4.30 వరకు 2/3 వంతు ఉపాధ్యాయులు రా. 7.00 నుండి 9.00 వరకు 1/3 వంతు ఉపాధ్యాయులు ఉండాలన్నారు. రాత్రి 7.00 నుండి మరుసటి రోజు ఉదయం 8.00 వరకు ఒకరు, ఇద్దరు టీచర్లు నైట్ డ్యూటీ చేయాల్సి వస్తుందని, ఈ క్రమంలో ఉదయం 8.00 లకు స్కూలుకు వచ్చిన ఉపాధ్యాయులు కొందరు రాత్రి 9.00 వరకు ఉండాలి. నైట్ డ్యూటీ ఉన్నవారు మరుసటిరోజు మధ్యాహ్నం 2.30 వరకు ఉంటుందన్నారు.ఖాళీ సమయంలో కనీసం విశ్రాంతి తీసుకునే అవకాశం లేదని, నైట్ స్టడీ తర్వాత 9.00 లకు ఇంటికి వెళ్ళాలంటే స్వంత వాహనం ఉంటే తప్ప వెళ్ళలేని పరిస్థితి ఉందన్నారు. మహిళలకైతే రక్షణ, భద్రతాపరమైన సమస్యలు కూడా ఉన్నాయని, వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాలని, ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటేనే విద్యార్థులకు సమర్థవంతంగా బోధించగలరని ఆ మేరకు టైం టేబుల్ ను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పన, సోషల్ వెల్ఫేర్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీకిరణ్, వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ దీప మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బుగ్గరాములు, కార్యదర్శి శేఖర్ మరియు గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలో పేదలకు అన్యాయం జరగదు : కె ఎల్ ఆర్



బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18):మాజీ శాసనసభ్యులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పేదలకు ఇచ్చిన ఇంటి జాగాలను క్రమబద్ధీకరణ చేస్తాం, కాంగ్రెస్ హయాంలో పేదలకు అన్యాయం జరగదని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలను తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు హామీ ఇచ్చారు. బుధవారం మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్థానికులతో కేఎల్‌ఆర్ తుక్కుగూడ కార్యాలయంలో భేటి అయ్యారు. జిల్లెల్లగూడ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 1986లో ఇంటి జాగాలు ఇవ్వడం జరిగిందని నాటి భూమి కోర్టు పరిధిలో ఉండడం వల్ల పొజిషన్ ఇవ్వలేదని కేఎల్‌ఆర్ దృష్టికి తెచ్చారు. గత పాలకుల చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదని వాపోయారు. సమస్యపై స్పందించిన లక్ష్మారెడ్డి తప్పకుండా కోర్టు కేసు పూర్వపరాలు పరిశీలించి న్యాయా నిపుణులతో చర్చించి పేదలను ఆదుకుంటామని అన్నారు. అవసరమైతే కోర్టు కేసులకు అయ్యే ఖర్చులు భరిస్తానని కేఎల్‌ఆర్ చెప్పారు. ప్రస్తుతం ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికి అన్యాయం జరగదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి, గజ్జల రామచందర్, మదన్ లాల్ పలువురు కాంగ్రెస్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పొలాలలో నిలిచిన నీరు

- కుళ్ళిపోతున్నా మొక్కల మొదలు, మాడిపోతున్న ఆకులు
- నిలవని పూత గుడాలు, రాలిపోతున్న కాయలు
- మూసి నది పరివాహక ప్రాంతాల్లో పత్తికి ఎక్కువ నష్టం



నీరు ఎక్కువ కావడంతో కుళ్లి పోయిన పత్తి.





**నవాబుపేట,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18)**ః ఇటీవల కురిసిన భారీ వర్షాలుకు మూసి నది పరివాహక ప్రాంతంలో పత్తి రైతులు ఎక్కువగా నష్టపోయారు.తెల్ల బంగారం పండిస్తున్న రైతులకు కంటి నిండా నిద్ర లేకుండా చేశాయి. పోటెత్తిన వరదల తో పొలాలలో నీరు నిల్వ ఉండటం.. వాతావరణం లో మార్పులు తేమ శాతం పెరగడం ప్రతి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి. గుమ్మడి, ఆకుమచ్చ కాయ కుళ్ళు ఎర్ర తెగుళ్ల బారిన పడిగా..మొక్కల మొదళ్లు కుళ్లిపోయాయి, కుళ్ళిపోతున్నాయి. ఆకులు మాడిపోయి పసుపు ఎరుపు రంగులోకి మారుతున్నాయి. నిలువని పూత గుడలు కాయలు రాలిపోతున్నాయి. పత్తి పొలాలను చూసి రైతులకు కన్నీళ్లు కారుస్తున్నారు.

**★పూత కాత దశలో...**

నవాబుపేట్ మండలంలో అదేవిధంగా గ్రామాలలో వానకాలం సీజన్ లో20720 ఎకరాలలో పత్తి సాగు చేశారు. మే చివరి వారం నుంచి రైతులు విత్తనాలు పెట్టారు. సీజన్ మొదట్లో తగిన వర్షాలు లేక మొక్కలు ఎదగలేదు. జూలై నుంచి వర్షాలు కురవడంతో మొక్కలు ఏపుగా పెరిగాయి. పూత విరగ కాసిన క్రమంలో నాలుగైదు రోజులు భారీ వర్షాలు పడడంతో పంటలపై వైరస్ బారిన పడడంతో పూతతో పాటు పిందెలు, కాయలు రాలిపోతున్నయి. మరో నెల రోజుల్లో ప్రతి చేతికి వస్తుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న రైతులు ప్రస్తుతం నెలకొన్న విపత్కారం పరిస్థితులను చూసి గుండెలు బదుకుంటున్నారు.

**★సుమారు30నుంచి 40 వందల ఎకరాలలో నష్టం....**

గతేఏడాది ఖరీఫ్ సీజన్లో మొదట్లో వరుణుడు దోబూచులాడిన విషయం తెలిసింది. పత్తి చేనులు సరిగ్గా ఎదగకపోవడంతో దిగుబడి అమాంతంగా తగ్గింది. ఎకరాకు సుమారు 10 నుంచి 12 క్వింటాళ్లు వరకు రావాల్సి ఉండగా 6 క్వింటాళ్లకు మించి దిక్కుబడి రాలేదు. దీంతో రైతులకు పెట్టుబడి ఖర్చులు రాలేవు. ఈసారి కలిసి వస్తుందని ఆశతో పత్తి సాగు చేసిన వారికి భారీ వర్షాలు కారణంగా తెగుళ్లు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. భారీ వర్షాలతో మండలంలోసుమారు 30నుండి 40 వందల ఎకరాలలో పత్తి పంట పంట వైరస్ బారిన పడినట్లు వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు తగిన జాగ్రత్త చర్యలు చేపడితే నష్టాన్ని తగ్గించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.కాని రైతులు మాత్రం మూసీ నది పరిహక ప్రాంతాల్లో 300 ఎకరాల వరకు నష్టం జరిగినట్లు తెలుసుతున్నారు.

**★ ఆశలు అడియాశలు అయ్యాయిఃబ్యాగరి ఆనందం,రైతు ( అక్నాపూర్)...**

అక్నాపూర్ గ్రామంలో ఐదు ఎకరాల పత్తి సాగు చేస్తున్నాను. దాదాపు లక్ష పైగా పెట్టుబడి పెట్టి ఎన్నో ఆశలతో పత్తి సాగు చేశాను.ఒక్కొక్క పత్తి చెట్టుకు దాదాపు 30 నుంచి 40 కాయలు కాశాయి. కానీ గత పదిరోజులుముందు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో కాయలు కుళ్ళిపోయి. అదేవిధంగా మూసీ నది పక్కనే ఉండడంతో రెండు ఎకరాలు పొలంలో నుంచిమూసి నది నీరు పోవడంతో రెండు ఎకరాల పత్తి నష్టం అయింది. పొలాలలో నీరు నిలవడంతో పత్తి పంటకు నష్టం వాటిలె పరిస్థితి వచ్చింది. పెరుగుతున్న కూలీల ఖర్చులతో రైతులకు పెట్టుబడి ఖర్చు సైతం మిగలని పరిస్థితి కనిపించడం లేదు.గత 20 రోజుల క్రితం వరకు కాయలతో పంటను చూసి సంబరపడ్డాను. భారీ వర్షాలతో ఆశలు కాస్త ఆడి ఆశలు అయ్యాయి.వర్షాలు ఇలాగే వస్తే రైతుకు మిగిలేది అప్పులే.

**గుడాలు కాయలు రాలిపోయాయి ః ఉరాడి సత్తయ్య,రైతు (అర్కతల)....**



నాలుగు ఎకరాల పొలం ఉంది.ఇందులో పత్తి పంట సాగుచేశాను. ఇటీవల కురిసిన ముసరు వర్షాలతో పొలం నిండా నీరు నిలిచింది. ఈ నీటిని దారి మళ్లించడానికి లేకుండా లోతట్టు ప్రాంతాల్లో మా భూమి ఉంది. ఏం చేయాలో తెలియడం లేదు పంట సాగుకు 70,000 ఖర్చు చేశా పంట ఎర్రబడిపోతుంది. కాయలు రాళ్ళతున్నాయి. పంటపై ఉన్న ఆశలు సన్నజాలుతున్నాయి. లేదు.కానీ మండలంలో చాలామంది సాగు చేసిన పత్తికి మాత్రం ఇబ్బందులు తప్పేలా లేవు.

**పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి ః వీరారెడ్డి,రైతు (చించల్‌పేట్)....**



మాకు ఉన్న 5 ఎకరాలతో పాటు మరికొన్ని ఎకరాలు కౌలు తీసుకొని ఇందులో పత్తి సాగు చేశా.ఫర్టిలైజర్ మందులు లిక్విడ్ మందులు కలుపుకొని దాదాపు ఎకరాకు పదిహేను వేల దాకా ఖర్చు వచ్చింది. రాత్రింబవళ్లు వర్షాలు కురవడంతో పొలంలో నీరు చేరి పత్తి పంట తీవ్రంగా దెబ్బతింది. అధిక వర్షాలతో కాయలు కుళ్ళిపోతు న్నాయి. పత్తి పంటకు కొళ్లు తెగులు వచ్చాయి. దీంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఆదుకోవాలి.

**ఈ రైతుకు తెలిసిందల్లా వ్యవసాయమే...ఃసి.రమేష్ రెడ్డి,రైతు (నారేగూడ)**



మా కుటుంబ సభ్యులు అందరూ సొంత పొలాల్లో పనులు చేస్తారు. మా సొంత భూమి ఆరు ఎకరాల పొలం అదనంగా 15 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాను. కానీ మూసి పరివాహక ప్రాంతం అయినా మేము 20 ఎకరాల పత్తి కి రెండు లక్షలకు పైగా పెట్టుబడి పెట్టాను. కానీ ఫలితం లేకుండా పోయింది. ఎక్కువ వర్షం పడటం వల్ల కొంత పొలం నీరు బట్టి ఎండిపోయింది. కొంతపురం గుడాలు కాయలు మొత్తం రాలిపోయాయి. చెట్లు మొత్తం ఎరుపు రంగుగా మారాయి. తాండూర్ నుండి కూలీలు ట్రైన్లో గొల్లగూడ, చిట్టి గడ్డ స్టేషన్లో కూలీలు దిగుతారు. అక్కడ నుంచి బండ్లపై కూలీలను తోలుకొచ్చి పొలాల్లో పనులు చేయించుకుంటాము .. కానీ వర్షాల రూపంలో బంగా పాటి ఎదురైంది. ఇస్తారంగా కురిసిన వర్షాలతో పత్తి పంట పాడైపోతుంది. కాయలు, పిందే,పూత, దశకు చేరుకున్నాయి. పొలాలలో నిలిచిన నీరు బయటకు వెళ్లేందుకు చిన్నపాటి కాలువలు ఏర్పాటు చేసిన పంటకు జరిగే నష్టం మాత్రం ఆపడం వారి వల్ల కావడం లేదు. వ్యవసాయ జీవనాధారం కాబట్టి వ్యవసాయం పై బతికే తమలాంటి రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సదరు రైతులు కోరుతున్నారు.

**పొలాలలో నీరు నిలవకుండా చూడాలి ః మండల వ్యవసాయ అధికారి ప్రసన్నలక్ష్మి.**



చేలలో నీరు నిల్వ కుండా మొక్కలు చూడాలి. ఈ మేరకు నీరా నిలవకుండా చూడాలి ఎకరాలకు 25 కిలోల యూరియా 20 కిలోల మ్యూరేట్ ఆప్ పొటాషియా రసాయన ఎరువులు పై పాటుగా పంటకు మొక్కల మొదల్లో 7లేక 10 సెంటీమీటర్ల దూరంలో తీసివేయాలి. దానిపై మట్టిని కపాలి ముప్పుకు గుర్రైన పంట త్వరగా కోలుకోవడానికి 19.19. 19లేదా 13.0. 45 లేదా 10 గ్రాముల యూరియా లీటర్కు నీ టికీ కలిపి వారం రోజులు వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పిందే మళ్ళీ రావడానికి అవకాశం ఉంటుంది. ఎసిపేట్ 1. 5 గ్రాములు లేదా రెండు మిల్లీ లీటర్లు ఫ్రీ ఫోని ల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.నేల ద్వారా వ్యాప్తి చెందే ఎన్ని తెగుళ్ల నివారణకు మూడు గ్రాముల కాపర్ లేదా అల్తార్నియా ఆకుపచ్చ తెగుళ్ల నివారణకు 2.5 గ్రాముల కార్బోహైడ్ ఇజం మైక్రోజేట్ సిలింద్ర నాశక మందును లీటర్ నీటికి కలిపి నీలా బాగా తడిచేటట్టు వారంలో రెండు సార్లు పిచికారి చేయాలి.

# ఓటర్ల ముసాయిదా జాబితా తయారికై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారం అందించాలి

## •జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు.

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్18)**ఃఓటర్ల ముసాయిదా జాబితా తయారికై రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కోరారు.బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ముసాయిదా జాబితా పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలపాలాన్నారు. గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 13వ తేదీన ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిదా జాబితా పై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

ముసాయిదా ఓటర్ జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, అదే విధంగా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నెల 19వ తేదీన (గురువారం) జరిగే మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరాలు, సూచనలు అందజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 26న అభ్యంతరాలు, సూచనలను పరిగణలోనికి తీసుకొని, 28న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకొని వెళ్ళిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని పార్టీల ప్రతినిధులు కోరడం జరిగినది. అందుకు అదనపు కలెక్టర్ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని, మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని చివరి ఓటర్ జాబితా తయారు చేయడం



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్.

జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో ఇన్చార్జి డీపీఓ సంధ్యారాణి, వివిధ రాజకీయ ప్రతినిధులు మహిపాల్, ప్రసాద్, రాజేందర్ రెడ్డి, మల్లేశం, రాజేందర్ లు పాల్గొన్నారు.

# రూ.1,30,000 వేల..లకు లడ్డు దిండి ప్రగతి కొండల్ రెడ్డి దంపతులు కైవసం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 18): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సీర్లా హిల్స్ ఒక లక్ష 30 వేల..లకు లడ్డు దిండి ప్రగతి కొండల్ రెడ్డి దంపతులు కైవసం చేసుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ సిర్ల హిల్స్ కాలనీ కమిటీ హాల్ నందు బాల గణేష్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణనాధుని చేతిలో ఉన్న లడ్డు ప్రసాదాన్ని ఒక లక్ష 30 వేల రూపాయలకు దిండి ప్రగతి కొండల్ రెడ్డి దంపతులు కైవసం చేసుకున్నారని స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ కలిసి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రుద్ర వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎర్రగడ్డ రమేష్ ,ఉపాధ్యక్షులు చందు, రాజు, గౌరవ అధ్యక్షులు వడ్ల వెంకటయ్య, మాజీ అధ్యక్షులు జయమ్మ, పద్మశ్రీ ,ఆకుల రాజు, సత్తయ్య, శివకుమార్ చారి, రాములు, మారుతి ,భాస్కర చారి ,అనిల్, అరవింద్ ,జైపాల్ రెడ్డి, వడ్ల రాజు, బొమ్మని శ్రీను, సుధాకర్, రాజేష్, వెంకన్న, యూత్ సభ్యులు మహేష్, నవీన్, శ్రవణ్ ,దత్తు ,చరణ్, రవి, గౌతమ్, విశాల్, పాల్గొన్నారు. కమిటీ సభ్యులకు కార్పొరేటర్ బిక్షపతి చారి శాలువాలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

# నిమజ్జనానికి వెళుతున్న గణపయ్యా

★న్యూ మధురాపురి కాలనీ వినాయకుడికి అంగరంగ వైభవంగా జరిగిన వీడ్కోలు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 18): న్యూ మధురాపురి కాలనీ వాసులు వినాయకుడికి అంగరంగ వైభవంగా బాయ్ బాయ్ గణేశ వీడ్కోలు చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో న్యూ మధురాపురి రోడ్ నెంబర్ 2 వెలసిన వినాయకుడికి కాలనీవాసులు ఘనంగా వీడ్కోలు పలికారు .మహిళలు ఒకే డ్రెస్ కోడ్ తో విగ్రహం ముందు కోలాటాలతో హల్ చల్ చేశారు .అదే విధంగా చిన్నారి బాలబాలికలు అందమైన దుస్తులు ధరించి తీన్మార్ డాన్స్ లతో సమ్మోహన పరిచారు. వినాయక నిమజ్జనానికి ముందు జరిగిన లడ్డు వేలం పోటీలలో తూర్పు పావని నిరంజన్ రెడ్డి దంపతులు లడ్డూను 50వేల 116 వేలంలో పాట పాడి ఓ రికార్డు నెలకొల్పారు. అదేవిధంగా వేమిరెడ్డి అవినాష్ రెడ్డి యామిని దంపతులు స్వామివారి కలశం వేలంపాటలో 1200 రూపాయలకు చేజిక్కించుకున్నారు. కే తార సురేష్ దంపతులు స్వామివారి దోవతిని వేలం పాటలో 5500 చేజెక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడూరి వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, అంజయ్య గౌడ్, కాలనీకి చెందిన యువకులు రాఘవేందర్ రెడ్డి, పెరమళ్ళ నవీన్ రెడ్డి, వై నవీన్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి ,శ్రీనివాస్, శివ, బసవరాజు, కుమారాచారి, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

★ పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఈశ్వరి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడిన స్వచ్ఛత హి సేవ- 2024 వక్షోత్సవాల్లో భాగంగా రెండవ రోజు బుధవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో మహిళా సంఘాలు, పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి స్వచ్ఛత కి సేవా కార్యక్రమం పై విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రోషన్, అంగన్వాడీ టీచర్ గోవిందమ్మ, ఆశ అరుణ, బిల్ కలెక్టర్ రాజేష్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత : ఎంపీడీఓ శైలజ రెడ్డి




మహేశ్వరం,మేజర్న్యూస్(సెప్టెంబరు18): మనుషుల అక్రమ రవాణా నిర్మూలన లో ప్రజలు అందరు భాగస్వామ్యం అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని మహేశ్వరం ఎంపీడీఓ శైలజ రెడ్డి అన్నారు. బుధవారం ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మహేశ్వరం ఆధ్వర్యంలో డిఆర్డిఓ మీటింగ్ హాల్లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శైలజారెడ్డి మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతిపెద్ద నేరం అని, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీని బారిన పడుతున్నారు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వారు, ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీనిపై అవగాహనా పెంచుకొని అప్రమతంగా ఉండాలని సూచించారు. ప్రతి విల్లెజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్ తమ పరిధిలోని మహిళలకు, అమ్మాయిలకు అక్రమ రవాణా పై అవగాహనా కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది మానవతా దృక్పతం తో చేయాలనీ, దీని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింప బడతారు. సెల్ ఫోన్ వాడుతున్న అమ్మాయిలపైన తల్లి తండ్రులు గమనిస్తూ ఉండాలి అని అన్నారు. ఈ సామజిక సమస్యను నిర్మూలించే ఉదేశ్యం తో ఇస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని, గ్రామాలలో అన్ని వర్గాల వారికి అవగాహనా కల్పిస్తూ అప్రమతం చేయాలనీ, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలనీ అన్నారు అలాగే మన గ్రామ పరిధిలో ఉండే బలహీన వర్గాల మహిళలు అమ్మాయిల ప్రవర్తన పైన దృష్టి పెట్టాలని, ముఖ్యంగా యువత డ్రగ్స్ సెల్ ఫోన్ మత్తులో పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, వీరిని రక్షించే బాధ్యత మన అందరిది అని అన్నారు. మానవ అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాలనుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తు 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్ సంబంధిత ఐసిడిఎస్,డిఆర్డివో,పోలిసు,న్యాయ, ఎడ్యుకేషన్,డిపార్ట్మెంట్ల ల సహకారంతో పని చేయడం జరుగుతుంది. రంగారెడ్డి జిల్లాలో అన్ని మండలాల లోని విల్లెజీ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలను నిరహించేలా చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుంది

శిక్షణ తో భాగంగా మానవ అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, ఎవరు దీనికి గురి అవుతారు, లైంగిక వ్యాపారం లోకి వెళ్లిన అమ్మాయిల పరిస్థితులు ఎలావుంటాయి మరియు సైబర్ ట్రాఫికింగ్ (ఆన్లైన్ మోసాలు)వివరిస్తూ ప్రతి గ్రామంలో సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి,వారి ద్వారా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని మరియు ప్రతి ఒక్కరు ఈ విషయాలపట్ల అప్రమతంగా ఉండాలని అన్నారు.అనంతరం కస్తూరిబ్బా పాఠశాలను తనిఖీ చేశారు.ఈ శిక్షణ కార్యక్రమం లో ఎపిఎం సత్యనారాయణ ,ప్రజ్వల సంస్థ కో ఆర్డినేటర్ సురేష్ కుమార్,మండల మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత, రాజేశ్వరి ఎపివో పరిమళ , ప్రజ్వల ప్రతినిధులు అనిల్ కుమార్, అంబర్ సింగ్, మితాళి రాజ్, కమ్యూనిటీ కోఆర్డినేటర్స్ కుమార్, రాజబాబు, వీరాంజనేయులు, సురేష్, యాదయ్య, సరోజ, నర్సింగరావు మరియు మండలం లోని ఆఫీస్ బెరర్స్, విల్లెజ్ ఆర్గనైజషన్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం





కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18): నవరాత్రులు అశేషమైన భక్తజనంతో, విశేషమైన పూజలు అందుకొని గంగమ్మ ఒడికి గణనాథులు చేరారు. మండలంలోని పలు గ్రామాలలో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమంలో భక్తులు, యువకులు, మహిళలు భక్తి పాటలు, డిజె సౌండ్ లతో ఉత్సాహంగా తమ నృత్యాలతో అలరించారు. పులిమామిడి లో ఆంజనేయ స్వామి దేవాలయములో నెలకొల్పిన గణేష్ లడ్డూ వేలం పాటలో మాజీ వైస్ ఎంపీపీ సంధ్యా దామోదర్ గౌడ్, నాలుగు లక్షల 45 వేల రూపాయలకు దక్కించుకున్నారు. కొత్తగూడ లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు ప్రసాద వేలంపాటలో ముచ్చర్ల రవీందర్ 38 వేల రూపాయలకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు బొక్క మాధవరెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ సాదమల్లారెడ్డి, యువకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీష్నర్ పై ఫిర్యాదు

షాద్నగర్, మేజర్న్యూస్ :షాద్నగర్ మున్సిపల్ కమీష్నర్ మాకొద్దంటూ మున్సిసల్ వైస్ చైర్మెన్ నటరాజ న్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఇందుకు సంబందించిన ప్రతులను ఆయన మీడియాకు అందించారు. ప్రోటోకాల్ ప్రకారం కౌన్సిలర్ లకు , తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమను మానసిక వేదనకు గురిచేస్తున్నారని, ఇలాంటి కమీష్నర్ మాకొద్దంటూ అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పట్టణ ప్రగతి విషయంలో కమీషనర్ తమను పక్కన పనెడుతున్నారని, కనీసం జిల్లా కలెక్టర్ పర్యటన విషయం కూడా సమాచారం ఇవ్వకుండా చివరి నిమిషంలో తెలిపారన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన తమపట్ల కమీషనర్ వ్యవహరిస్తున్న తీరు బాగోలేదని, ఇలాంటి అధికారి మాకొద్దని ఫిర్యాదు చేశారు.

# గణపయ్యకు ప్రత్యేక పూజలు



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18 ) : షాబాద్ మండల పరిధిలోని చెర్లగూడ గ్రామములో బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి పూజ చేసి అనంతరం హనుమాన్ నామస్మరణ, నలుగురు దంపతులతో యజ్ఞం, అన్న దాన కార్యక్రమం, షాబాద్ శిశుమందిర్ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమం అనగా కోలాటం, చెక్క భజన, చెర్లగూడ గ్రామానికి చెందిన బెన్నూరి ప్రవస్వి భరత నాట్యం, భజన కార్యక్రమం నిర్వహిచారు. ఈ కార్యక్రమానికి వినాయక సేవ సమితి ఆహ్వానం మేరకు షాబాద్ సి ఐ కాంత రెడ్డి హాజరైనారు. మట్టి గణపతులను పూజిద్దాం. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని వినాయక సేవ సమితి సభ్యులు పేర్కొన్నారు. వినాయక నిమర్జనం సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం భజన పాటలతో ఆట పాటలతో గణపయ్యను గ్రామములో శోభ యాత్ర తీసి తీర్థ ప్రసాదం వితరణ చేసి అనంతరం చిన్నారులతో ఉట్టి కార్యక్రమం నిర్వహించి, షాబాద్ చెరువుకు తీసుకెళ్లి వినాయక నామాలు పలుకుతూ వినాయకుని నిమర్జనం చేసారు.
ఈ కార్యక్రమంలో వినాయక సేవ సమితి సభ్యులు, చిన్నారులు గ్రామస్తులు తదితరులు పాల్గొని విజయవంతం చేసారు.



గండిపేట్, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 18) :
హిమగిరినగర్ కాలనీలోని జై మాతాజీ యూత్ అసోసియేషన్ వారి వినాయక మండపంలో రూ.83 వేల రూపాయలకు అంతారం సుధాకర్ తనయుడు అంతారం మనితేజ్ దక్కించుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18)ః ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను తాండూరు మండల ఎంఈవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవీంద్ గౌడ్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉత్తమ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన గ్రహితలు 21 మందిని సన్మానించారు. సన్మాన గ్రహీతలు 21 మంది( ఎస్జిటి) మహిళలు 13 మంది పురుషులు తొమ్మిది మంది డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ ఎమ్మార్వో తారా సింగ్ ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈఓ వెంకటయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు ముత్తయింజయ స్వామి ఏ శివకుమార్, నరస నాయక్, వైద్యనాథ్, రామ్ నర్సింహారెడ్డి, జైపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, నాగప్ప, కిష్టప్ప, ఎంటిఆర్టియు అధ్యక్షులు మండల,జొన్నల వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శి,పురుషోత్తం రెడ్డి,యుటిఎఫ్ అధ్యక్షులు నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి సువర్ణ రాణి, తపస్ మండల అధ్యక్షులు రవి, ప్రధాన కార్యదర్శి వినోద్, గవర్నమెంట్ ఉపాధ్యాయులు, వి వెంకటరమణ, శ్రీనివాస్, అల్లాపూర్ ప్రధానోపాధ్యాయురాలు అంబమ్మ, గౌతాపూర్ ప్రధానో పాధ్యాయురాలు నీలావతి, సుశీల వైద్యనాథ్, కోట బాస్ పల్లి శ్రీనివాస్,ఎం ఆర్ సి ఎంఈఓ ఆఫీస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తారాసింగ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, ప్రధానోపాధ్యాయులు మృత్యుంజయ స్వామి, శివకుమార్, నర్యానాయక్, వైద్యనాథ్, రాంన ర్సింహారెడ్డి, జైపాల్రెడ్డి, నర్సిరెడ్డి, నాగప్ప, కిష్టప్ప, మండల ఎంటీఆర్టీయూ అధ్యక్షుడు జొన్నల వినోద్కుమార్, ప్రధాన కార్యదర్శి పు రుషోత్తంరెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షుడు నారాయణగౌడ్, ప్రధాన కార్యదర్శి సువర్ణరాణి, తపస్ మండల అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 18): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వ రం గ్రామానికి చెందిన బీ.లక్ష్మమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిం ది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, శేరుబాయ్, వెంకటేశ్, జె.నరేందర్, బి.లక్ష్మప్ప కుమ్మరి జనార్ధన్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ సమస్యలను పరిష్కరించాలి

- మూడో తరగతి విద్యను అంగన్వాడి సెంటర్లో ప్రవేశపెట్టాలి
- ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని సిఐటీయు డిమాండ్




తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18)ః సిఐటియు తెలంగాణ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తాండూర్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ తాండూరు ప్రాజెక్టు ఏ సిడిపిఓ శ్రీ లక్ష్మికి అంగన్వాడి సెంటర్లలో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్ సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లకు కలెక్టర్లకు పీడీలకు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింతని వారి సమస్యలు పరిష్కరించాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేయాలని ఐసిడిఎస్‌ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడి సెంటర్లలో మూడో తరగతి వరకు ప్రవేశపెట్టరని దాని తీవ్రంగా ఖండిస్తున్నామని అంగన్వాడి సెంటర్లకు సొంత భవనాలు నిర్మించాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదర్శి భేబి టీచర్స్ హెల్పర్స్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి పట్టుదలతో ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలి

- జేఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ సరితా కిషోర్



విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ సరిత కిషోర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18) : ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలని జేఆర్ఎస్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపాల్ సరితా కిషోర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని జేఆర్ఎస్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు బెంగళూర్‌లో ఈ నెల 14, 15 తేదిలలో తైక్వోండ్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న అక్షయ్ గౌడ్, సామ్రాట్ గౌడ్, రిధా రేష్మి, విహాన్, ఎం.శివరాం, హార్దిక్‌లు వివిధ కేటగిరిలో క్యూరూగీ, పూంసే పోటీలలో పాల్గొని 2 బంగారు పథకాలు, 10 వెండి పథకాలు సాధించిన విద్యార్థులతో పాటు కోచ్ శివారెడ్డిని బుధవారం ప్రిన్సిపాల్ సరిత కిషోర్ అభినంది ంచారు.ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నిత్య సాధనతోనే తమకు ఇష్టమైన రంగంలో రాణించగలరని అన్నారు. క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడుతాయని తెలిపారు. విద్యార్థులు తైక్వోండ పోటీలలో మంచి నైపుణ్యత ప్రదర్శించి పథకాలు సాధించడం పాఠశాలకు గర్వకారమణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఆర్డినేటర్ శ్రావణి, హెచ్‌ఆర్ స్వప్నపాల్గొన్నారు.

# అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించాలి

- అమ్మాయిలకు పౌష్టికాహారం అందించాలి
- బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించరాదు
- మండల న్యాయసాధికార సంస్థ సభ్యులు




బాల్యవివాహాల అవగాహన సదస్సు

కుల్కచర్ల,మేజర్‌న్యూస్(సెప్టెంబర్18): అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మండల న్యాయసాధికార సంస్థ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల,కస్తూర్బా హాస్టల్ లో బాల్య వివాహాలపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ.... చిన్న వయసులో అమ్మాయి లకు ఎవరు వివాహం చేసినా చట్టరితే నేర మవుతుందని బాల్యవి వాహాలను ఎవరు ప్రోత్సహించ రాదని బాల్య వివాహాలు జరుగుతుంటే అరికట్టవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని వారు తెలిపారు. అమ్మాయిలు బాల్యవివాహలను వ్యతిరేకించాలని మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు, కస్తూరిబా గాంధీ హాస్టల్ ప్రత్యేక అధికారి దేవి,బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం,మండల రిసార్ట్స్ పర్సన్ రామచంద్రయ్య, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



కస్తూరిబా గాంధీ హాస్టల్లో విద్యార్థినిలకు పంపిణీ చేస్తున్న పౌష్టికారాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం.

# రంగరంగ వైభవంగా పోచారం సుభాష్ చంద్రబోస్ యూత్ వినాయకుని నిమజ్జనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18) : పోచారం మున్సిపాలిటీ పరిధి పోచారం గ్రామం సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని లడ్డు వేళం పాటను సాయంత్రం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహంచారు. ఈ లడ్డు వెళం పాటలో అదే గ్రామానికి చెందిన ఆకిటి పోచిరెడ్డి లక్ష 72వేలకు లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం ఎస్‌వైఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిజే చప్పుల్లతో రంగు రంగు విద్యుత్ దీపాల మధ్య, వాయిద్యాలతో యువతి యువకుల సాంస్కతిక కార్యక్రమాలతో వినాయకుని శోభయాత్ర ఘనంగా సాగించారు. ఈ కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, టీం ఎస్ఎస్ఆర్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయక నిమజ్జనం

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 18):
వినాయక నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో వినాయకులను నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రంలో ప్రతిష్టించిన వినాయకులతో గ్రామంలోని పురవీధుల మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. యువకుల డ్యాన్స్‌లు, ఆటాపాటల నడుమ వినాయకులను పెద్ద చెరువుకు నిమజ్జనానికి తరలించారు.



బొంరాస్‌పేట్‌లో వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన

## జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



బీఎల్‌వోలు నిర్వహిస్తున్న సర్వేలో ఓటర్లతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్

కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 18): ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా పరిశీలనలో తమ దృష్టికి తెచ్చిన సమస్యలను తప్పక పరిష్కరిస్తామని తెలిపారు. బీఎల్‌వోలు నిర్వహిస్తున్న డోర్ టు డోర్ పరిశీలనను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటరు జాబితా, నూతన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఇంటింటి సర్వే ప్రక్రియను పూర్తి చేయడంలో రాజకీయ నాయకులు సహకరించాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇందనూర్ బషీర్, యం.కృష్ణంరాజు, కె.చంద్రప్ప, రమేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొడంగల్ పట్టణంలోని బాలాజీనగర్, వడ్డర్ గల్లీలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. ఓటరు జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లు ఉన్నాయా... అని అక్కడ కాలనీవాసులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా హక్కులను కాలరాస్తున్న శ్రీ చైతన్య పాఠశాల

- ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన మండల నాయకులు



ఎంఈఓ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న యువ నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18) విద్యా హక్కులను కాలరాస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మండల యువ నాయకులు డిమాండ్ చేశారు. కందుకూరు మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలపై బుధవారం కందుకూరు మండలానికి చెందిన యువనాయకులు ఎంఈఓ కార్యాలయంలోని ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ సురేష్ కుమార్ ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ...మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం మద్యం షాపులకు అతిసమీపంలో పాఠశాలను నడుపుతూ... భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు అయిన ఆర్టికల్ 21 జీవించే హక్కునూ మరియూ,21ం విద్యా హక్కునూ కాలరాస్తూ, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 లోని షెడ్యూల్ 1లో చెప్పిన విద్యార్థులకు పూర్తిగా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యను బిధించాలనే నిబంధనను వ్యతిరేకంగా పాఠశాలను నడుపుతున్నారని అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ చట్టంలో బాలల హక్కుల కమిషన్ చెబుతున్న బాలల ప్రాథమిక హక్కులను ధిక్కరిస్తూ విద్యార్థులు, బాలల యొక్క జీవితాల యొక్క అభివృద్ధిని అడ్డుకునే విధంగా, బాలల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే విధంగా నిబంధనాలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలపై కఠిన చర్యాలు తీసుకోవాలనీ పిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ సురేందర్ రెడ్డి, హనుమంతుల అరుణ్, కుమార్, ఢిల్లీ అనీల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని డయాగ్నస్టిక్ సెంటర్స్, ప్రవేట్ క్లినిక్స్‌ను సీజ్ చేసిన డి.ఎం.హెచ్.ఓ జీవరాజ్



ల్యాబ్‌ను సీజ్ చేస్తున్న డిప్యూటీ డిఎం అండ్ ఎచ్ఓ జీవరాజ్

చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)ః మంగళవారం రోజు ఎస్.కె డయాగ్నస్టిక్ సెంటర్ యజమాని నా ఇష్టం వచ్చిన రిపోర్ట్ ఇస్తాను అడగడానికి మీరెవరు అని అనడంతో అధికారులు ప్రజలు అక్కడికి వెళ్లి చూడగా అతని దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పై అధికారులకు సమాచారం అందించగా, సూర్య కథనానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పాల్వాన్ కుమార్ ఆదేశానుసారం డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ జీవరాజ్,డి.ఈ.ఎం.ఓ శ్రీనివాస్ బుధవారం చౌడాపూర్ మం డల కేంద్రంలోని గుర్తింపులేని ప్రవేట్ క్లినిక్స్, డయాగ్నస్టిక్స్ సెంటర్స్ ను గుర్తించి ఎస్.కె డయాగ్నస్టిక్ సెంటర్, మదిహ డయాగ్నస్టిక్ సెంటర్, మాదిహా క్లినిక్,రాజ్యలక్ష్మి ఫస్ట్ ఎయిడ్ సెంటర్,షఫీ క్లినిక్లను డాక్టర్ జీవరాజ్ సీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి వాజీయుద్దీన్, సి.హెచ్.ఓ సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య ఎఫెక్ట్




# జెపి హాస్పిటల్‌లో యువకుడు మృతి

- వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటు బంధువుల ఆందోళన
- ప్రజల ప్రాణాలంటే లెక్కలేదు
- హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్




ఆసుపత్రి ముందు ఆందోళన చేస్తున్న మృతుని కుటుంబ బంధువులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)ః మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని జేపీ ఆస్పత్రిలో బుధవారం దారుణం చోటు చేసుకుంది. మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన అజయ్(31) అనే యువకుడు కండ్లు తిరిగి కింద పడడంతో బంధువులు, కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలో ఉన్న పీర్జాదిగూడ కార్పొరేషన్ లోని జేపీ హాస్పిటల్‌లో చేర్పించారు. వెంటనే వైద్యం ప్రారంభించిన వైద్యులు అ పరీక్షలు ఈ పరీక్షలు అంటూ సుమారు రెండున్నర లక్షల రూపాయలు కట్టించుకొని చివరకు సదరు వ్యక్తి మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు బంధువులకు సమాచారం ఇచ్చారు. ఇప్పటి వరకు బాగానే ఉన్నాడని చెప్పిన ఆస్పత్రి యాజమాన్యం ఇప్పుడు మాట మార్చి ఏకంగా చనిపోయాడని చెప్పడంతో షాక్ కి గురైన బంధువులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట టెంట్ వేసి మరి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీస్ లు అక్కడికి చేరుకొని ఎలాంటి ఘటనలకు పాల్పడరాదనీ సూచించడంతో న్యాయం జరిగే వరకు కదిలేదని బంధువులు పట్టుబట్టారు. అయినా ఆసుపత్రి యాజమాన్యం స్పందించక పోవడం గమనహారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి జే పి హాస్పిటల్ యాజమాన్యం పై చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసిన తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

- మర్యాద పూర్వకంగా కలిసిన పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 18)ః తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బుధవారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆంర్‌ను కలిశారు. తన మిత్రుడైన కింగ్స్ గ్రూప్‌కు చెందిన సఫీ ఖాన్‌తో కలిసి కేటిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు హైదరాబాద్ నగరంలోని కేటిఆర్ నివాసానికి వెళ్లి కలిశారు. కేటిర్ పైలెట్‌ల మధ్య తాండూరు రాజకీయాలు చర్చకు వచ్చినట్లు తెలిసింది.

## నందిగామలో డబుల్‌బెడ్రూం ఇండ్లను పరిశీలించిన కలెక్టర్



కలెక్టర్‌ను సత్కరిస్తున్న అధికారులు, కాంగ్రెస్ నాయకులు

నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18): నందిగామ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈసందర్భంగా మండల కేంద్రానికి విచ్చేసిన కలెక్టర్, ఎమ్మెల్యేను కాంగ్రెస్ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు, పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వారు డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ రాజేష్, ఎంపిడిఓ సుమతీ, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ చంద్రపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కావలి కృష్ణ, చించేటి కృష్ణ, సీతారాం పాల్గొన్నారు.



డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక

## చదువుతో పాటు చేతివ్రాతపై పట్టు సారించాలి

### విద్యార్థులకు చేతివ్రాతపై అవగాహన కల్పిస్తున్న చేతివ్రాత నిపుణులు అజాజ్ అహ్మద్



షాబాద్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18 ) : విద్యార్థులు చదువుతో పాటు చేతివ్రాతపై పట్టు సారించాలని చేతివ్రాతః నిపుణులు ఆజాజ్ అహ్మద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అక్షర టాలెంట్ స్కూల్లో విద్యార్థులకు చేతివ్రాతపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు చేతివ్రాత అందంగా ఉంటే మార్కులు మంచిగా వస్తాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రాజుగౌడ్ మాట్లాడుతూ... కార్పొరేట్ స్థాయి విద్యను గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందించేందుకు. మారుతున్న విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అందించి, సాంకేతిక నైపుణ్యం కలిగిన వారి నుండి శిక్షణలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : వర్షాకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్టు, కామినేని హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో మండలం చుక్కాపూర్ గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటీసీ, ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ అఖిల్, డాక్టర్ అనిల్, కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 261 మందికి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, బిపి, షుగర్, జలుబు, దగ్గు, వైరల్ ఫీవర్ , వంటి వ్యాధుల బారిన పడినవారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ , ఆమన్‌గల్లు వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ లలిత జోతయ్య, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, జూలూరు రమేష్, కొండల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పాండు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఓంకారం, విరేష లింగం, మాజీ ఎంపీటీసీ యాదయ్య, శ్రీధర్ రెడ్డి, మల్లా రెడ్డి, బాల మల్లేష్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ దేవుల నాయక్, మల్లేష్, రమేష్ , నరేష్ రెడ్డి, కలూరి మల్లేష్, లక్నమోని శ్రీను, టీ మల్లేష్,, జి కృష్ణయ్య, టీ శ్రీను, ఎల్ శ్రీను, బైకని శ్రీశైలం, మల్లేష్, తుమ్మ రమేష్, అశోక్ గౌడ్, ఆశా వర్కర్లు, నాయకులు, వెంకటేష్ అన్న మిత్రమండలి సభ్యులు, పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాన్ని పరమార్శించిన మాజీ సర్పంచ్ శ్రీశైలం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : మండల పరిదిలోని దేవుని పడకల్ గ్రామానికి చెందిన బక్కి యాదయ్య బుధవారం మృతి చెందారు. యాదయ్య మృతి విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తన సహచరులతో కలిసి బాదిత కుటుంబాన్ని పరమార్శించి నివాళులు అర్పించి మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుని అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా 3వేల రూపాయల సహాయం బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు, శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు శ్రీను, వేణు, గ్రామ నాయకులు మేస్త్రీ కృష్ణయ్య, పాండు, సత్యం, శంకర్, శ్రీను, జంగయ్య, రవి, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వీపర్స్‌కు సొంత నిధుల నుండి జీతం... డిప్యూటీ మేయర్

★ లక్ష్మమ్మ, ఝాన్సీ ఇద్దరు స్లీపర్స్ కు చెక్కు అందజేత

★ బి ఎం సి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఉదారత



బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్వీపర్స్ కు రెండు నెలల జీతం అందజేసిన డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ప్రాథమిక పాఠశాలలో రెండు నెలలుగా స్లీపర్స్కు జీతం లేకపోవడంతో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ స్పందించి తన సొంత నిధుల నుండి 24 వేల రూపాయల చెక్కును లక్ష్మమ్మ, ఝాన్సీలకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఇబ్రనీ శేఖర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్సును రెగ్యులరైజేషన్ చేసి జీతాలు ఇవ్వాలని పేర్కొన్నారు. కార్పొరేషన్ నుండి కూడ స్కూళ్లకు నిధులు కేటాయించడం జరిగిందని కొన్ని కారణాల వలన స్వీపర్సను కేటాయించడంలో ఆలస్యం జరిగిందన్నారు. మున్సిపల్ నుండి స్వీపర్ లకు జీతం వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## వీరాంజనేయ భక్త సమాజం గణనాథుని లడ్డు 11.50 లక్షలకు పలికింది

★బడంగ్పేట్ గణనాథుని లడ్డు గౌరీ సురేష్ కైవసం అయింది గణనాథుని లడ్డు వల్ల కోరికలు తీరుస్తాదని నమ్మకం ★గతంలో కన్న ఈ ఏడాది ఐదు లకలు తక్కువ



బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): బడంగ్పేట్ బడా గణనాథుని లడ్డు కైవసం చేసుకున్న గౌరీ సురేష్ కుటుంబ సభ్యులు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ గ్రామంలో వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డు ప్రసాదం వేలం పాట పోటా పోటీలలో బడంగ్పేట్ నివాసి గౌరీ సురేష్ కుటుంబ సభ్యులుకైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కోరిన కోరికలు తీర్చే గణనాథుని లడ్డు ప్రసాదం వల్ల నమ్మకంతో ప్రసాదాన్ని దక్కించుకోవడం ఆనందంగా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ భక్త సమాజ అధ్యక్షుడితో పాటు సభ్యులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీలకు చెందిన నేతలు అధిక సంఖ్యలో ప్రజలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బకాయి పాల బిల్లుల చెల్లింపుకై పాడిరైతుల ధర్నా

★పాడిరైతులతో కలిసి రోడ్డుపై పాలు పోసినిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 18):పాల ఉత్పత్తి దారులకు విజయ డైరీ నుండి రావాల్సిన మూడు నెలల బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆమనగల్లు పట్టణంలోని జాతీయ రహదారిపై పాడి రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడిరైతులకు సింగిల్‌విండో చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు మద్ధతు పలికి రోడ్డుపై పాలు పోసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ మాట్లాడుతూ పాడి పరిశ్రమనే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పాడిరైతులకు పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినెల పాల ఉత్పత్తిదారులకు 15 రోజులకోసారి బిల్లు చెల్లించాలని ఆయన కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని కొద్దిసేపు ధర్నా నిర్వహించి తహసీల్దార్ సి.హెచ్ లలితకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు దోనాదుల కుమార్, సరిత పంతునాయక్, మాజీ సర్పంచ్ సోనా శ్రీనునాయక్, బిఆర్ఎస్ నాయకులు ఎంగలి రఘు, గుత్తి బాలస్వామి, చుక్క నిరంజన్‌గౌడ్, పరమేష్, రమేష్ నాయక్, వెంకటేష్,, బద్దు, మల్లేష్, మాల్యా నాయక్, శివకుమార్, భాస్కర్ రెడ్డి, శేఖర్, స్కైలాబ్, మహేష్, నర్య, లక్ష్మణ్, రమేష్, గణేష్, వంకేశ్వరం భీమయ్య, భాస్కర్, రవీందర్, ప్రశాంత్,ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్ మండలాల విజయడైరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సభ్యులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అమృత సాగర్‌కు నామినేట్ పదవి దక్కేనా?

- ఎమ్మెల్యే రంగారెడ్డికి అత్యంత సన్నిహితురాలు -కాంగ్రెస్ పార్టీలో మహిళలలో చురుకైన వ్యక్తి



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 18): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అమృత సాగర్ కు నామినేట్ పదవి అధిష్టానం గుర్తించి ఇవ్వాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరుతున్నారు. సుమారు 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి బాధ్యతలు ఆశించకుండా పనిచేసిన నాయకురాలు ఆమె. గత ఎన్నికలలో చింతపట్ల గ్రామ ఎంపీటీసీగా, యాచారం జెడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. అధిష్టానం ఆమెకు పార్టీ కార్యక్రమాలు ఏ పని చెప్పిన తూచా తప్పకుండా పనిచేసింది. రాష్ట్ర నాయకత్వంలో మహిళా అధ్యక్షురాలుగా, రంగారెడ్డి జిల్లాలో మహిళల పట్ల అనుభవం ఉన్న నాయకురాలు. క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర నాయకురాలుగా రాజకీయాలలో ఎన్ని వడిదొడ్కులు వచ్చిన ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసింది. కానీ ఇప్పటివరకు పార్టీలో ఈ పదవి దక్కలేదని ఆమెకు బాధగా ఉంది. అధిష్టానం పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే రంగారెడ్డి సహకారంతో నామినేట్ పదవి ఆశిస్తున్నట్లు తెలిసింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మహిళ పేరుందిన నాయకురాలు అమృత సాగర్. ఆమెకు ఏ పదవి బాధ్యతలు స్వీకరించిన చాలా సులభంగా హ్యాండిల్ చేసే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలలో ఆమెను గుర్తించి ఏ పదవి ఇచ్చినా పోటీ చేయడానికి ఆమె సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే రంగారెడ్డి అమృత సాగర్ పైన మంచి విశ్వాసం ఉన్న నాయకురాలు, ఏదేమైనా రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలోనైనా ఏ పోస్ట్ అయినా అధిష్టానం ఇస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.

## బొజ్జ గణపయ్యకు ఘనంగా వీడ్కోలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18):మాడ్గుల మండల కేంద్రంలో కాటమయ్యగడ్డ గణేష్ ఉత్సవకమిటి ఆధ్వర్యంలో బుధవారం నిమర్జనోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్సవమండపంలో స్వామివారిని భక్తులు, స్థానిక నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన లడ్డూ వేలంలో గణనాధుడి పెద్ద లడ్డూను కాటమయ్య గడ్డకు చెందిన జెల్ల వెంకటయ్యగౌడ్ 27వేల రూపాయలకు సొంతం చేసుకోగా స్వామివారి చిన్నలడ్డూను గాదెల తిరుపతయ్య 26వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా గణనాధుడి కళశాన్ని 17వేల రూపాయలకు ఎమ్మె శేఖర్ దక్కించుకోగా షాలువాను 2500 రూపాయలకు ఎమ్మె వెంకటయ్య దక్కించుకున్నారు. అనంతరం భక్తుల కోలాహలం, గ్రామస్థుల పూజల మధ్య బొజ్జ గణపయ్యను నిమర్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు ఎమ్మె శ్రీశైలం, జెల్ల మహేష్‌గౌడ్, ఎమ్మె శేఖర్ కంచర్ల గిరి, కొత్తపెల్లి ముత్యం, ఎమ్మె బీరప్ప, జెల్ల యాదయ్య, తిరుపతయ్య, కొత్తపెల్లి మహేష్, కాస మహేష్, కాట్ల రాజు, కొత్తపల్లి శ్రీకాంత్, ఎమ్మె శివలింగం, కాట్ల గణేష్, జెల్ల వంశీ, ఎమ్మె శివ, అంబల్ల రవి, ఎమ్మే చింటూ, బంగారి శంకర్, ఎమ్మే వెంకటయ్య, , ముద్దం వెంకటయ్య, ఈరమల్ల శ్రీరాములుత్రదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో లడ్డును దక్కించుకున్న అంకం శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 18) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమగిరినగర్ కాలనీలో జై మాతాజీ యూత్ శనివారం నెలకొల్పిన వినాయక మండపంలో లడ్డు ప్రసాదాన్ని వేలంపాటలో కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు అంకం శ్రీనివాస్ రూ.90 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అంకం అమర్, సాయి, అంకం మనీదీప్‌లు కైవసం చేసుకున్నారు.